18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

బుధవారం 13 నవంబరు 2024 పేజీలు 8



## కనిగిరి ప్రజల కల సాకారం

**రిలయన్స్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ఒప్పందం**

**మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేక చొరవతో నిమ్జ్ ప్రాంతంలో ఇండస్ట్రీస్ రాక**

**రాష్ట్రంలోనే తొలి ప్రాజెక్టు కనిగిరి ప్రాంతం ఎంపికపై హర్షం**

**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కనిగిరి మంచి రోజులు వచ్చాయి. త్వరలో కనిగిరి ప్రజలు కల సాకారం కానుంది. అతి త్వరలో కనిగిరి ప్రాంతం ఇండస్ట్రీయల్ హబ్‌గా మారబోతుంది. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సారథ్యంలో కనిగిరి ప్రాంతం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. కనిగిరి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపడుతు న్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవత కనిగిరి ప్రాంతం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కనుంది. రిలయన్స్ ఇండస్ట్రీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో 8 జిల్లాల్లో ప్లాంట్‌లు పెడుతున్నారు. అందులో మొదటి ప్లాంట్ ప్రకాశం జిల్లాకు తొలి ప్రాధాన్యత ఇచ్చి కనిగిరి ప్రాంతంలో పెట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ముంబై ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, బోర్డు సభ్యులు పి.ఎం.ఎస్ ప్రసాద్, రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బషీర్ షిరాజీతో సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొ న్నారు. కనిగిరి ప్రాంతంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇండస్ట్రీ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థతో ఒప్పందం నిమ్జ్ కారిడార్‌లో ఇండస్ట్రీ ఏర్పాటుకు ముందు కొచ్చిన రిలయన్స్ సంస్థ ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడుని శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతులు తెలియ జేశారు. ఇదే నిమ్జ్ ప్రాంతంలో

మిగతా 3లో



**వెలుగొండ ప్రాజెక్టుకు రూ.600 కోట్లు నిధుల కేటాయింపుపై హర్షం**

**సీఎం చంద్రబాబును కలిసి ధన్యవాదాలు తెలిపిన ఉమ్మడి ప్రకాశం ప్రజా ప్రతినిధులు**

## బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు ప్రాధాన్యత

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకాశం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలు హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడ్ని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బడ్జెట్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా వరప్రదాయని వెలిగొండ ప్రాజెక్టుకు రూ.600 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ సారథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో అన్నీ నియోజక వర్గాల్లో అభివృద్ధి పనులు ముమ్మరం చేయనున్నట్లు సూచించారు. చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో మంత్రులు

మిగతా 3లో



## హోరాహోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు లార్డ్‌కృష్ణ అకాడమిలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్-11 బాలబాలికల బ్యాడ్మింటన్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. 10 నుండి 13 వరకు సాగుతున్న పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి 13 జిల్లాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సత్తా చాటారు. లార్డ్‌కృష్ణ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులకు వేదికగా నిలిచింది. మంగళవారం జరిగిన పోటీలలో అండర్ 11 బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో కే.మోజీష్, సూఫీయన్‌పై విజయం సాధించారు, జి.రామ్ సుశాంత్, మోక్షజ్ఞపై విజయం సాధించారు. ఏ.హరీష్ వెంకట సాయి, జె.కార్తీక్‌పై విజయం సాధించారు. ఎస్.కే అఫ్రన్ గౌతమ్ పై విజయం సాధించారు అండర్ 11 బాలికల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఆర్.ఎం.చౌదరి, హేమన్య కిరీటి పై విజయం సాధించారు. కీయ, ప్రియాంకపై విజయం సాధించారు. శ్రీ అధ్య రెడ్డి, కే.అధ్యపై విజయం

మిగతా 3లో

## ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి

**రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలి**

**సాగు, ఉత్పత్తుల విస్తీర్ణం, ఆదాయం పెరగాలి**

**చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభం కావాలి**

**కల్తీ పాల విక్రయాలపై నమూనాలు సేకరించాలి**

**బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశాలు**



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లాలో పంటల సాగు, ఉత్పత్తుల విస్తీర్ణం, ఆదాయం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశమ య్యారు. ప్రకృతి వ్యవసాయం బాపట్ల జిల్లాలో మరింత విస్తరింప చేయాలని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాల న్నారు. ప్రోటీన్ రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభమయ్యేలా వ్యవసాయాధికా రులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు లభించేలా ఆన్ లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆవులు, గేదెల ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో

మిగతా 3లో




## శ్రీహరిహరక్షేత్రంలో శీ పార్వతి అమ్మకు సారె

**విశేష అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మ**

**సారె సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన శిద్దా రాఘవరావు దంపతులు**



## కలెక్టర్ అన్సారియాను కలసిన దామచర్ల సత్య

**పలు అభివృద్ధి పనులకు సంబంధించి వినతి అందజేత**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మర్యాదపూర్వంగా కలిశారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యంలో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

## నల్లబోతుల వారి వేడుకలో అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక తర్లుపాడు రోడ్ నందు భగత్ సింగ్ కాలనీ లో నల్లబోతుల శ్రీనివాసులు,చంద్రకళ కుమార్తె వివాహానికి హాజరు అయి నూతన వధూవరులు అయిన వెంకట సాయి కల్పన, పూర్ణ చంద్రరావు దంపతులను ఆశీర్వదిం చిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సిబ్బంది నిరసన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం సిబ్బంది మంగళవారం ఉదయం నిరసన ప్రదర్శన నిర్వహించారు. పర్చూరులో ఉపాధి హామీ పథకం ఏపీఓపై జరిగిన దాడిని ఖండించిన ఉద్యోగులు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకో వాలని కోరిన ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవర త్నం.

## తెప్పోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో, కమిషనర్, సీఐ



మార్కాపురం, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో వచ్చే చిలుకు ద్వాదశి సందర్భంగా మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి పుష్కరిణిలో రేపు తెప్పోత్సవ కార్యక్రమం. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివా సరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, సిఐ సుబ్బారావుతో కలిసి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తు గురించి చర్చించిన సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రము అయిన భట్టి ప్రోలులో శ్రీమాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించ బడతాయని శాఖ గ్రంథాలయాధికారి కలపాల సుభాష్ చంద్ర బోస్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ14 న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం,15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన ప్రముఖులను స్మరించు కొనుట,17న ముగ్గుల పోటీలు,18న విద్యార్థులకు"చిత్ర లేఖనం పోటీలు,19 న కవి సమ్మేళనం,20 న గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమము మరియు బహుమతుల ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా విశ్వనాథపల్లి



రేపల్లే, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బిజెపి పార్టీ సీనియర్ లీడర్ తీర ప్రాంత వాసి లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన విశ్వనా థపల్లి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి బిజెపి పార్టీకి తన సేవలు అందించినందుకు గాను అధిష్టానం డైరెక్టర్ పదవిని కేటాయించడం ద్వారా సామాన్యులకు పెద్దపీట వేశారని పార్టీ కోసం పనిచేసిన ఏ కార్యకర్తను వదిలిపెటదు అనడానికి విశ్వనాథపల్లి నియామకమే నిదర్శనం.

# ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుంచి రక్ష పోస్టర్ ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: క్యాన్సర్ నివారణకు ఇంటింటా తిరిగి ముందస్తు పరీక్షలు నిర్వహించి పరీక్ష ద్వారా క్యాన్సర్ ను ఆదిలోనే అంతం చేయాలని ధ్యేయంతో ముందస్తు పరీక్షలు నిర్వహించుటకు ప్రజలకు అవగాహన కల్పించాలని వాల్ పోస్టర్ ఆవిష్కరించారు జిల్లా కలెక్టర్. బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో నవంబర్ 14వ తేదీ నుండి ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరములు దాటిన అందరికీ ఎన్ సి డి ప్రోగ్రాం క్రింద గతంలో నిర్వహించిన డయాబె టిస్, హైపర్ టెన్షన్ సర్వే తో పాటుగా క్రొత్తగా కామన్ క్యాన్సర్లు అయిన నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు, సర్వైకల్ క్యాన్సరు పై 3.0 ఎన్ పి డి యాప్ నందు సర్వే చేయుటకు పోస్టర్ ఆవిష్కరణ మంగళ వారం బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట్ మురళి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయి ంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్. శేషు కుమార్, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న ఆటోను ఢీకొన్న లారీ: ఒకరి మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం వద్ద ఏపీ 39 యు.ఎన్ 2754 నెంబరు గల ఆగి ఉన్న ఆటోను ఎదురుగా వస్తున్న ఏపీ 27 టీజెడ్ 3089 ప్రైవేట్ ఫ్యాక్టరీ వాహనం లారీ కంటైనర్ సాంకేతిక లోపం కారణంగా బ్రేక్ పడక చుట్టూ తిరుగుతూ వెనుక భాగం ఢీకొంది. కర్లపాలెం మండలం ఏట్రావారిపాలెం చెందిన ఆటో డ్రైవర్ బలికా హరీష్ అక్కడకక్కడే మృతి చెందాడు. హరీష్ అన్న సురేష్, బెజ్జం ఇందిరా ఖజిపాలెం, మద్దిబోయిన శ్రీనివాసరావు బుద్ధం, హబ్బి ఆకాష్ రాయగడ్, దేవరకొండ వెంకటేష్ గణపవరం, నిషి కొన్నవార్ వెస్ట్ బెంగాల్, ప్రశాంత్ కొన్నవర్ వేస్ట్ బెంగాల్, మేనక వేస్ట్ బెంగాల్ వీరందరికీ గాయాలయ్యాయి. 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ నందు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఘటన స్థలానికి చేరుకుని బాపట్ల డి.ఎస్.పి గోగినేని రామాంజనేయులు కర్లపాలెం ఎస్సై రవీంద్ర ప్రమాదానికి గల కారణాలు స్థానికులను అడిగి తెలుసుకొని లారీ కంటైనర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు. ఏరియా వైద్యశాల సూపరెంటెంట్ సిద్ధార్థ వివరాలు కోరగా దేవరకొండ వెంకటేష్ కు రెండు కాళ్లు విరిగిపోయాయి అని గుండె కూడా ఒత్తుకుందని ప్రథమ చికిత్స అందించామని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన ఆస్పత్రికి తరలించామని, చికిత్స పొందుతూ మరణించాడని చరవాణి ద్వారా ఏరియా ఆసుపత్రి డాక్టర్ తెలిపారు. ఇద్దరకు చిన్న ఫ్యాక్చర్లని, ఒకరికి పెద్ద ఫ్యాక్చర్ అని అందరిని కూడా అబ్జర్వేషన్ లో ఉంచి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

# హౌస్ హెూల్డ్ సర్వే తీరును తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులలో మంగళవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హౌస్ హెూల్డ్ సర్వేను కమిషనర్ వార్డుల నందు స్వయంగా తిరిగి పరిశీలించారు,ఆన్లైన్లో సిబ్బంది నమోదు చేస్తున్నటువంటి వివరాల విషయములో ఎటువంటి అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు. పట్టణంలోని 9వ వార్డ్ మూర్తి రక్షణ నగర్ నందు అసంపూర్తిగా నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన రీడింగ్ రూమును ఆయన గ్రామ పెద్దలతో కలిసి పరిశీలిం చారు. శాసనసభ్యుల వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి తీసుకువెళ్లి నిర్మాణం పూర్తి అవ్వడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మూర్తి రక్షణ నగర్ నందు వీధి దీపాలు కొన్ని రోజుల నుండి వెలగడం లేదని పెద్దలు కమిషనర్ వారి దృష్టికి తీసుకురాగా తక్షణమే బాగు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జమ్ముల పాలెం రోడ్డు లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్‌ను ఆయన పరిశీలించి బయో మైనింగ్ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు.

# నేడు వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్య మం త్రి వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదే శాల మేరకు బుధవారం పట్టణంలోని ఎంసీఏ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు కార్యకర్తల నాయకులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో పలు అంశాల తో కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు చెప్పారు. సమావేశానికి బాపట్ల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుండి 20 వరకు నిర్వహించబడును. 14న ప్రారంభం నెహ్రూ పుట్టినరోజు వేడు కలు అనంతరం దేశభక్తి గీతాలు పోటీలు, 15న వక్తృత్వ పోటీలు 16న వ్యాసరచన 17న క్విజ్ 18న డ్రాయింగ్ 19న ఆటల పోటీలు నిర్వహించడునని గ్రంథపాలకురాలు ధనమ్మ తెలియజేశారు. వీటికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రికలను ఎంపిడివో ఆఫీసులో ఎంపిడివో పి.సుబ్రహ్మణ్యం, ఎంఈవో పి. సుబ్రమణ్యేశ్వరరావు ఈవోపిఆర్‌డి ఏ.రామకృష్ణ ఆర్‌డబ్ల్యూబ్ల్యూఎస్ ఏఈ నాగరా జు ఈవోఆర్‌డి ఏ.శ్రీనివాస్, సిహెచ్.కృష్ణమూర్తి, ఎస్.సుబ్బ రామయ్య, ఇమ్మాను యేలు, మున్నీరు సాహెబ్ చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ధనమ్మ గ్రంథపాలకురాలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైబర్ నేరాల పట్ల మరియు ఈ టీజింగ్ పట్ల దూరంగా ఉండి ఉన్నత విద్యను అవరోదించాలని నిజాంపట్నం ఎస్సై కి .తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని బాబాజీ పాలెం లో ఉన్న ముక్తియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మట్లాడు తూ విద్యార్థినీయుల పట్ల గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మరియు బైక్ పై వెళ్లేట ప్పుడు హెల్మెట్ ధరిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చీరాలలో నూతన హాస్పటల్ ప్రారంభం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో నూతనంగా డాక్టర్ జాన్ ఆగాస్టిన్ ఏర్పాటు చేసిన గ్లోబల్ ఫిజియోథెరపీ క్లినిక్ ని ప్రారంభించిన ప్రముఖ వైద్యులు, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ బాలాజీ అనిత హాస్పిటల్ మరియు శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, అత్యదునిక ఫిజియోథెరపీ పరికరాలతో చీరాల ప్రాంత ప్రజలకు మరియు పేదలందరికీ వైద్య సేవలను అందిస్తామని తెలిపిన ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ జాన్ ఆగష్టిన్, ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్టర్ పాల్, జాన్ శ్యాముల్ ,బుజ్జి పాస్టర్ , విలియమ్స్ మరియు డేటా జోషప్ , బంధుమిత్రులు పాల్గొన్నారు

## శ్రీ వీరరాఘవ స్వామి దేవాలయంలో పూజలు



చీరాల, మేజర్‌న్యూస్: ఈరోజు చిలుకు ఏకాదశి సందర్భంగా శ్రీ వీరరాఘవ స్వామి వారికి విశేష పంచామృత అభిషేకము అనంతరము సహస్రనామార్చన లక్షదీపార్చన కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి అయినా చిన్ని కృపారావు గారు ఆధ్వర్యంలో జరిగింది అర్చక స్వామి దిట్టకవి వాసుదేవా చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం జరిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపాలి



**మొదటి పేజీ తరువాయి** పశు సంపద పెరుగుదలకు పశు వైద్యులు కృషి చేయాలన్నారు. కల్తీ పాల విక్రయాలను అరికట్టాలన్నారు. పాలు రవాణా చేసే ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలతో నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు. పండ్ల తోటల విస్తీర్ణం పెంచాలని జామ, అరటి తోటలు, డ్రాగన్ ఫ్రూట్స్ పెంపకం వృద్ధి చేయాలన్నారు. సూక్ష్మ సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సముద్ర తీరం వెంబడి పెరిగే మొక్కలను ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా నాటాలని చెప్పారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలో ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో సౌర విద్యుత్ వినియోగించేలా చూడాలన్నారు. విరివిగా సోలార్ యూనిట్లను మంజూరు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం కొరకు రూ.17.32 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలో 337 కిలోమీటర్ల మేర 67 రహదారుల మరమ్మతు పనులు చేపట్టిందన్నారు. విద్యాశాఖ, సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నడిచే పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటిలో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. భావి భారత పౌరులు కానున్న విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా తాగునీరు, మరుగుదొడ్లు నీటి వనరులు పక్కాగా ఉండేలా పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాలలో మరమ్మత్తులకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాన్ని సచివాలయాలకు అనుసంధానిస్తామన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వ వైద్యశాలలను నడపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. క్యాన్సర్ నివారణపై రూపొందించిన ప్రచార గోడ పత్రాలను విడుదల చేశారు. ముఖ్యంగా అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతీలో రక్తహీనత నివారించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కౌమార దశ బాలికలకు పరీక్షల నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ప్రకాశం జిల్లాకు ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి** గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు ఇంటూరి నాగేశ్వరరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పర్యాటక శాఖ ఛైర్మన్ నూకసాని బాలాజీ, వైపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, ముఖ్యనేతలు ఉన్నారు.

## కనిగిరి ప్రజల కల సాకారం

**మొదటి పేజీ తరువాయి** డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు రిటైర్డ్ కల్నల్ జయరావు బృందం పర్యటించి పరిశీలించడం జరిగింది. కనిగిరి ప్రాంతంలో ఇండస్ట్రీస్ ఏర్పాటు జరిగితే వలసలు నివారించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు మెండుగా దొరుకుతాయి.

## సినీ నటి కస్తూరిని వెంటనే అరెస్ట్ చేయాలి

### ద్రావిడ దేశం కృష్ణారావు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఇటీవల చెన్నై నగరంలో ఒక బహిరంగ సభలో సినీ నటి కస్తూరి మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం తమిళనాడులోని అంతఃపుర రాణులకు సేవ చేయటానికి వచ్చిన వారే తెలుగువారని మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుటుంబాన్ని కించపరుస్తూ మాట్లాడిన సినీ నటి కస్తూరిని వెంటనే అరెస్ట్ చేయాలని ద్రావిడ దేశం కృష్ణారావు డిమాండ్ చేశారు. కరుణానిధి పూర్వికుల స్వస్థలమైన ఒంగోలు పక్కనే ఉన్న చెరువుకొమ్ము పాలెం గ్రామాన్ని ద్రావిడ దేశం కృష్ణారావు సందర్శించి కరుణానిధి బంధువుల సాయంతో శిథిలావస్థలో ఉన్న కరుణానిధి ఇంటిని ద్రావిడదేశం కార్యకర్తలతో సందర్శించారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బంకా చిరంజీవి, యాదవ జేఏసీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, కాటమరాజు ప్రొటెక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజు యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, రంగారావు, కొండలు, మిరియాల రాఘవ, పెళ్లూరు శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత డాక్టర్ శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర అధ్యాపకునిగా పని చేస్తున్న డాక్టర్స్ ఎం. శ్రీనివాస్ రెడ్డికి అవార్డు లభించిన సందర్భంగా కళాశాల బృందం వారిని ఘనంగా సత్కరించింది. కళ్యాణి అధ్యక్షతన జరిగినసభ ఐక్యూఏసీ సంచాలకులు కుసుమకుమారి స్వాగతం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ కళాశాలకి నాక్ ఏ రావడానికి డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి కృషిని కొనియాడారు. అనంతరం స్టాఫ్ క్లబ్ తరపున శ్రీనివాసు రెడ్డికి ఘన సన్మానం చేశారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందము శాలువాతో, పుష్పగుచ్ఛంతో సత్కరిస్తుం డగా, కళాశాల బృందం తరపున శ్రీమతి పి యామిని అమ్మాజీ సన్మాన పత్రాన్ని చదువి అందజేశారు. అవార్డు గ్రహీత గురించి చెన్నమనేని శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాస్ రావు, డాక్టర్ పి ఇందిరా, డాక్టర్



మంజుల భారతి, డాక్టర్ ఏవి రాజలక్ష్మి, జె యాన్ సురేష్ కుమార్ తదితర అధ్యాపక బృందము ప్రశంసించారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం చెందిన ఎకడమిక్ కౌన్సిల్ సభ్యులైన ప్రొఫెసర్ జి. రామ్మోహన్ రావు, ప్రొఫెసర్ ఎన్ నిర్మల మని, ప్రొఫెసర్ జి. సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మిద్దాం...భూగర్భ జలాలు పెంచుదాం

ఒంగోలు,మేజర్‌న్యూస్: వర్షపు నీరు వృధాకాకుండా, భూగర్భజలాలు పెంపుదల కోసం ప్రతి పంచాయితీలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జిల్లా పంచాయితీ అధికారి జి.వెంకట నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో వాలంటీర్ ఎన్విరాన్మెంటల్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఆవశ్య కతపై ప్రచురించిన గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ వీరభద్రాచారి మాట్లాడుతూ భవిష్యత్తులో నేటి ఎద్దడి నివారణకు ఇంకుడు గుంతలు దోహద పడతాయని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య, ఎంపీటీసీ సంఘం నాయకులు నారాయణ స్వామి పాల్గొన్నారు.

## జాతీయ క్రీడాకారులకు అభినందన సన్మానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: భవిష్యత్తులో క్రీడల్లో ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లాలని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అధినేత డా. చాపల వంశీ కృష్ణ ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని అంజయ్యరోడ్డులో కల అగ్నికుల క్షత్రియ సామాజిక భవనంలో క్రీడారంగంలో ప్రతిభ కనబరిచిన అగ్నికుల క్షత్రియ క్రీడాకారులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి ధాత్రిమొ గదారమ్మ(ఒలింపిక్ గేమ్ అయిన కర్లింగ్ గేమ్ లో ఆలిండియా గోల్డ్ మెడల్ ), కొక్కిలిగడ్డ సాయిరాం (కబడ్డీ సౌత్ జోన్ నేషనల్), దండ్రుప్రోలు గోపిరాజు (కబడ్డీ సౌత్ జోన్ నేషనల్), దండుప్రోలు సాయి కిరణ్ (కబాడీ సౌజన్ నేషనల్), తంబు యశ్వంత్ (కరాటే సౌత్ జోన్ నేషనల్)ను ప్రతిభ కనబర్చారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ అండ్ ప్రకాశం జిల్లా ప్రెసిడెంట్ కుర్ర భాస్కరరావు, అగ్నికుల క్షత్రియ ఆరామ క్షేత్ర సామాజిక భవనం అధ్యక్షులు వల్లభుని రంగారావు, కమిటీ సభ్యులు పెద్దలు వెయ్యాల వెంకటేశ్వర్లు, సిరిగిరి రంగారావు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఏడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన హబీ బుల్లాఫౌండేషన్

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఉదయం, సాయంత్రం వేళలో వాకర్స్ వస్తున్నందున వారి ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్ తన సొంత నిధులతో వాకర్స్ నడిచే స్థలాన్ని జెసిబితో బాగు చేయించారు.ఇటీవల వర్షానికి జూనియర్ కాలేజీ గ్రౌండ్లో గడ్డి పెరిగి విషపూరితమైన పాములు,తేళ్లు వంటివి వస్తుండడంతో ఇబ్బంది పడుతున్న దుస్థితిని గుర్తించారు.వెంటనే హబీ బుల్లా ఫౌండేషన్ అధినేత కరిముల్లా బేగ్ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో తన సొంత నిధులతో జెసిబితో మరమ్మత్తులు చేయించారు. కరీముల్లాబేగ్ చేస్తున్న సేవలను పొదిలి ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కాలేజ్ హెడ్



మాస్టర్, ప్రిన్సిపాల్, సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్, జూనియర్ కాలేజ్ హెడ్మాస్టర్, ప్రిన్సిపాల్, రామలక్ష్మి హెచ్‌ఎం కరిమున్ బీబీ ఉపాధ్యాయులు బివి రెడ్డి పిటి ప్రసాద్, ప్రముఖ న్యాయవాది షేక్ షబ్బీర్, కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాల బెనిఫిట్స్ పునరుద్ధరించడానికి ఈ స్పెషల్ క్యాంప్స్ నిర్వహణ

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: తపాల శాఖ ద్వారా గ్రామ వార్డు సచివాలయాల సహకారంతో తపాల సిబ్బంది ద్వారా ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా కొత్త ఖాతాలను తెరవడం, ఆధార్ లింకు చేయడం కోసం ప్రత్యేక క్యాంపులను కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని 100 తపాలా బ్రాంచ్ ఆఫీసులు సబ్ పోస్ట్ ఆఫీసులు, హెడ్‌పోస్ట్ ఆఫీస్‌లలో ప్రత్యేక శిబిరాలు ఈనెల 15వ తేది వరకు నిర్వహిస్తామని కందుకూర్ అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ సిహెచ్ మారుతి మధువాణి తెలిపారు. ఈ శిబిరాలలో ఇప్పటికే ఉన్న ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతాలకు ఆధార్ లింక్ చేయడం కొత్త ఐపిపి ఎకౌంటులను ఆధార్ లింకుతో ఓపెన్ చేయడం ద్వారా నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మ్యాపింగ్ సులభతరం అవుతుందన్నారు. ప్రస్తుతం కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఇనాక్టీవ్ స్టేజిలో ఉన్న 34,000 మంది ఖాతాల బెనిఫిట్స్ పునరుద్ధరించడానికి ఈ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

## భవిత సెంటర్లో విద్యార్థులకు ఫిజియోథెరపీ

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో భవిత సెంటర్లో మండలంలోని ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ డాక్టర్ ప్రియదర్శిని సహకారంతో విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. దేవరపల్లి శ్రీధర్ బాబు వారి మిత్రుల సహకారంతో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు12000 రూపాయల విలువచేసే బోధన అభ్యాస సామాగ్రిని విద్యార్థులకు అందించినట్లు ఎంఈఓలు వి.కోటేశ్వరరావు దినేష్ కుమార్లు తెలిపారు.

## 14వ తేదీ నుండి గ్రంథాలయ వారోత్సవాలు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: స్థానిక సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకులు విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈనెల 14వ తేదీ నుండి విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ఈనెల 20వ తేదీ ముగింపు రోజున విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు

## చురుకుగా ఎస్ఎం భాషా ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీ ఎనిమిదో వార్డులో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం మంగళవారం నాయకులు చేపట్టారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం, రెన్యూవల్ చేయి ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ ఎస్ ఎం బాషా మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం వల్ల ఎన్నో ప్రజలు ఉన్నాయని చెప్పారు. బూత్ కన్వీనర్ ఖాదర్ వలి, అహమ్మద్ బాషా, రవీంద్ర పాల్గొన్నారు.

## కొమ్మలపాడులో 'పొలం పిలుస్తోంది'

సంతమాగులూరు మేజంన్యూస్: మండలంలోని కొమ్మలపాడు మండల పరిధి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలను తీసుకుంటూ వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని నాన్న కోరారు. ఈనెల 17వ తేదీ నుండిరబి పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు కామన్ సర్వీస్ సెంటర్లలో రైతులు తమ వాటా నగదును చెల్లించుకోవాలని ఆమె కోరారు.

## కాపు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి నియామకంపై హర్షం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరే షన్ చైర్మన్‌గా మాజీ మంత్రి, జనసేన నాయ కులు కొత్తపల్లి సుబ్బా రాయుడు నియామకంపై మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపము ఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయ కత్వంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించి ఉన్నత పదవుల్లో నియమిస్తూ అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతున్నట్లు అన్నారు. అదేవిధంగా రాష్ట్ర కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు కాపులలో పేదకుటుంబాల ఆర్థిక సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తారని జనసేనపార్టీలో అత్యంత ప్రాధాన్యత ఉన్న నాయకుల్లో కొత్తపల్లి సుబ్బారాయుడు ఒకరని అదేవిధంగా రాజకీయాలలో సీనియర్ అయిన ఆయన కాపుల సంక్షేమం కోసం కృషిచేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయు డుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రవికుమార్ అన్నారు.

## కాశినాయనకుంటను పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాశినాయన కుంటలో ఆక్రమణలను గుర్తించేందుకు సర్వే చేపట్టామని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అన్నారు. ఇప్పటికే ఓ కమిటీని ఏర్పాటు చేశామని 8 ఎకరాలకు పైగా కాశి నాయన కుంట విస్తరించి ఉన్న విషయం రిపోర్టర్‌లో ఉందన్నారు. 9 సర్వే నంబర్లలో ఆక్రమణలకు గురి అయినట్లుగా తమకు ఫిర్యాదులు అందాయని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే సర్వే చేపట్టడం జరిగిందన్నారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు కలెక్టర్‌కు అందిస్తామని మార్కాపురం సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ వెంకట దాసు తదితరులు పాల్గొన్నారు.

## పంతాని, బొమ్మిడికి శుభాకాంక్షలు తెలిపిన అనగాని శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన నిజాంపట్నం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ మరియు టిడిపి నాయకుడు పంతాని మురళీధర్ రావు, రామకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ దుశ్యాలవాలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఓగిపోయిన వెంకట్ యాదవ్, తాత ఏడుకొండలు, కేసన రామ కృష్ణ, అడవుదీవి నాయకులు సొంటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ రాజేష్ ఖన్నా, కూచిపూడి మోహన్ రావు, నిజాంపట్నం నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సేలం కోటేశ్వరరావు, దాసరి బిక్షాలు, ఇంకా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాళ్లపాడు ఆయకట్టు రైతుల ఆనందం నాకు ముఖ్యం

- రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ఆనందం వ్యక్తం చేసిన రాళ్లపాడు ఆయకట్టు రైతాంగం
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నదాతలు



కందుకూరు, మేజర్‌న్యూస్: రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని రైతులు ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో పంటకు కావాల్సిననీటిని విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద మంగళవారం రాళ్లపాడు ఆయకట్టు రైతులు, అధికారులతో కలిసి ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ దేవుడి దయతో ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రాజెక్టులో నీరు చేరిందని, అలాగే సోమశిల ప్రాజెక్టు నుంచి మనకు రావాల్సిన 1.5 టిఎంసిల నీరు కూడా ప్రాజెక్టుకు వస్తుందని దీని ద్వారా రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరుకుంటుందని తెలిపారు. ఆయకట్టు రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు తాను, కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ సీజన్లో ఆయకట్టు రైతులు వరి పంట పండించేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతుల ఆకాంక్షకు అనుగుణంగా ప్రాజెక్ట్ నుంచి రైతుల పొలాలకు కాలువ ద్వారా నీటి విడుదల చేయటం ఒక రైతు బిడ్డగా తనకు ఎంతో ఆనందం కలిగించిందని ఆయన తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నీరు రాక వరి పంటను సాగు చేయలేకపోయారని, కానీ ఈ సీజన్లో వరి పంటకు చివరి ఆయకట్టు పొలం వరకు నీరు అందించే బాధ్యత తీసుకుంటానని ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**సూపర్ 6 పథకాలపై దృష్టి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలతో ఆర్థిక మంత్రి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్6 పథకాలకు అమలు చేసే విధంగా బడ్జెట్ రూప కల్పన చేయటం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులకు ఎక్కువ కేటాయింపులు చేసిందని తెలిపారు. గత జగన్ సర్కార్ 2023 24 లో సాగునీటి కోసం కేటాయించింది కేవలం 697 కోట్లు మాత్రమేనని కానీ ప్రస్తుత ప్రభుత్వం 1447.20 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్ ద్వారా అన్నదాత సుఖీభవ పథకంకు 4500 కోట్లు కేటాయింపు జరగడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఒక్కొక్క రైతు ఖాతాలో ప్రతి సంవత్సరం 20 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై ఆగ్రహం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పలు రోజుల తరువాత జరిగిన సర్వసభ్య సమావేశాన్ని కూడా పలువురు అధికారులు గైర్హాజరవటంపై సభ ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు అధ్యక్షతన జరిగిన పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది.ఎంపీపీ లలిత కుమారి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను సభ దృష్టి కి తీసుకుని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా ప్రజలకు ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను వివరించాలని ఆమె కోరారు.హాజరైన కొన్ని శాఖల అధికారులు వారి పరిధిలో ఉన్న పథకాలు గురించి చెప్పారు.కొన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి దుమ్ముకొట్టడం తో ఎంపీపీ లలిత కుమారి వారికి నోటీసులు ఇవ్వాలని ఎంపీడీఓ ఎస్ వెంకట రమణకు సూచించారు. గతం నుంచి ఇలాగే జరుగు తుంది. ఈ సమావేశంలో మండల పరిషత్ వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి,ఈవో పి ఆర్ డి టి ఓహారాణి, ఎంపీటీసీలు దున్న తిరుపతి బాబు, మురుగుడు శ్రీనివాసరావు,నన్నె పాముల చంటి,గద్దె సుశీల, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలు తగ్గించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: నెల రోజులుగా వంట నూనెలు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. పం డుగల సందర్భంగా రోజువారి సరుకుల కొనుగోళ్లలోనూ ధరల ప్రభావం కనిపిస్తోంది. రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల అదుపునకు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలొస్తాయని ఎదురుచూస్తున్న యువతకు నిరాశే గురవుతున్నారు. డీఎస్సీ వాయిదా పడింది ప్రత్యేక డీఎస్సీ ప్రకటించలేదు కోచింగ్ తీసుకున్న యువత వెంటనే రిక్రూట్మెంట్ ప్రారంభించి ఉద్యోగాలు ఉపాధి కల్పించాలని సిపిఎం కోరుతున్నది. ఇసుక మద్యం కరెంటు చార్జీలు మహిళలపై దాడులు దళితులపై అత్యాచారాలు రోజూ పెరిగిపోతున్నాయి. ఆచూకీ కనపడిన ఆడపిల్లల సంఖ్య పెరుగుతున్నది. మద్యాన్ని నియంత్రించాలి వారానికి ఒకరోజు డ్రై డే అమలుచేయాలి, డిఅడిక్షన్ సెంటర్లు పెట్టాలి, ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి, ప్రజలు వ్యతిరేకిస్తున్న చోట్ల నిబంధన వ్యతిరేకంగా షాపులకు అనుమతించకూడదన్నారు. కార్యక్ర మంలో మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, బోడ పాటి హనుమంతరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## అభివృద్ధికి వారధి సకల జనుల బడ్జెట్: గ్లోరీ



పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం - ప్రజల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మాత్యులుకి ధన్యవాదములు తెలుపుతూ,అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నిన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉంది. గతంలో నష్టపోయిన ఆర్థిక వ్యవస్థను, ఆగిపోయిన సంక్షేమ పథకాలనుపునరుద్దిస్తూ,అభివృద్ధికి ఊపిరి పోస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టబడినది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటికీ ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగింది.అని చెప్పవచ్చు. విద్యా వ్యవస్థకు కేటాయించిన నిధులు తల్లికి వందనంతో పాటుగా, శాస్త్ర సాంకేతిక,విజ్ఞాన, పరిశోధన రంగాల వైపు పయనించే విధంగా విద్యా వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన విధానం హర్షించదగినది ఆ వైపుగా ఈ బడ్జెట్ కేటాయించబడింది.అదేవిధంగా మన దేశంలోనే మన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఒక మాదిరిగా ఉంటుంది అనుటలో సందేహం లేదు. మహిళలకు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాల అమలు దిశగా ఈ బడ్జెట్ కేటాయించ బడింది . మహిళా సాధికార దిశగా, డ్వాక్రా మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవలసిందిగా కోరుచున్నాము. స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ బాటలు వేస్తున్న సమయంలో ఈ బడ్జెట్ కేటాయింపులతో బాప ట్ల నియోజకవర్గానికి అవసరమైన నిధులను తెప్పించి రాష్ట్రంలోనే బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి అంటే ఈ విధంగా ఉండాలని అభివృద్ధి చేసి చూపిస్తారని ఎలాంటి సందేహం లేదు.

## తైక్వాండో జూనియర్ విభాగంలో లాస్య ప్రియకు గోల్డ్ మెడల్



వేటపాలెం, మేజర్‌న్యూస్: కందుకూరులో ఈ నెల 10 తేదీన జరిగిన టైక్వాండో అసోసియేషన్ మీట్లో సబ్ జూనియర్ విభాగంలో యార్లగడ్డ లాస్య ప్రియ గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అవటం జరిగినది. క్యారెట్ విభాగంలో యార్లగడ్డ లక్ష్మీప్రియ గోల్డ్ మెడల్స్ సాధించడమే కాక వీరు కందుకూరులో జరుగు రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొంటారని తెలుపుతూ, రాష్ట్ర స్థాయికి ఎంపికైన వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ పీడీలు ఏ.కోటేశ్వరమ్మ, జే.శ్రావణిలు అలానే విద్యా కమిటీ వైస్ చైర్మన్ సురేఖ, ఉపాధ్యాయునీ ఉపాధ్యా యులు అభినందనలు తెలిపారు.

## కార్తీక మాస ద్వాదశిన పూజలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం లోని భీమావారిపాలెం మహాలక్ష్మి అమ్మవారి దగ్గర బండ్రెడ్డి రజని కార్తీక మాస ద్వాదశి రోజు సందర్భంగా లక్ష దీపార్చన కార్యక్రమం చేసి భక్తులకు పండు తాంబూలం అందించి లింగాస్తకం, కార్తీక పురాణం చదివి భక్తులకు వినిపించడం జరిగింది.

## చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు శిక్ష, రూ.5 లక్షల పరిహారం

కనిగిరి, మేజర్‌న్యూస్: చెల్లని చెక్కు కేసులో ఒకరికి ఏడాది జైలు శిక్షతోపాటు 5లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని కనిగిరి జుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర తీర్పు చెప్పారు. విజయవాడకు చెందిన మహ్మద్ అబ్దుల్ కరీమ్ కనిగిరి పట్టణానికి చెందిన మహ్మద్ రఫీ వద్ద రూ.5 లక్షలు అప్పు తీసుకొని బాకీలోకి 5 లక్షలకు చెక్కు ఇవ్వడం జరిగింది. మహ్మద్ రఫీ చెక్కును బ్యాంకులో వేయగా బౌన్స్ అయ్యింది. చెక్కు బౌన్స్ కేసుకు సంభందించి 6 సంవత్సరాలు విచారణ జరిగి మంగళవారం మహ్మద్ అబ్దుల్ కరీమ్‌కు ఏడాది జైలు శిక్షతోపాటు 5 లక్జల పరిహారం చెల్లించాలని న్యాయమూర్తి కె భరత్ చంద్ర తీర్పు వెల్లడించారు.

# అనుమతులు లేకుండా రోడ్లపై వ్యాపారాలు చేస్తే తొలగిస్తాం:కమిషనర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: అనుమతులు లేకుండా రోడ్లపై వ్యాపారాలు చేస్తూ తొలగిస్తామని కమిషనర్ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. నగరంలోకి కొత్త కూరగాయాల మార్కెట్‌ను కమిషనర్ సందర్శించారు. వ్యాపారస్తులకు కేటాయించిన షాప్‌లలో మాత్రమే వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. లేదంటే అనుమతి లేకుండా రోడ్లపై పెట్టిన వ్యాపారాలను తొలగిస్తామని తెలిపారు. మార్కెట్ నందు వర్షపు నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.



షాపు రూముల బకాయిల వివరాలను సంబంధిత షాప్ రూముల యజమానులకు తెలియజేసి నగరపాలక సంస్థ ఖజానాకు చెల్లించునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ వెంట టి.రాంబోపాల్‌రెడ్డి, సహాయ కమిషనర్, డా సీహెచ్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, కె.బాబురావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, షేక్ బాజ్జీ, శానిటరీ ఇన్స్పెక్టర్, ఎల్.విజయ భాస్కర్, రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి ధన్యవాదాలు తెలిపిన జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్‌రావు

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం లోని రైతుల పంట పొలాల సాగుబడి కోసం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాళ్ళపాడు రిజర్వాయర్ నుంచి కుడి ఎడమ కాలువ లకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నీరు విడుదల చేయడం శుభపరిణామ మని జనసేన నాయకులు దేవళ్ల భాస్కర్‌రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా నీరు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ కాలంలో ఈ రిజర్వాయర్ లోకి సమృద్ధిగా నీరు లేకపోవడం , అపుడు వర్షాలు వరదల వల్ల వచ్చిన కొద్దిపాటి నీటిని కూడా రైతుల పంట పొలాలకు ఇవ్వలేకపోయారు. ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాలనలో దేవుడు కరుణించి సకాలంలో కురిసిన వర్షాలకు రిజర్వాయర్‌లో 17 అడుగులకు పైగా నీరు చేరింది. ఇలా చేరిన నీటిని కూటమి ప్రభుత్వ హామీల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు ఈ సంవత్సరం వరిసాగు కోసం నీరు అందిస్తామని ఇటీవల రైతు సభలు నిర్వహించి ఇచ్చిన హామీ మేరకు నీరు విడుదల చేశారు అన్నారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపిన వారిలో జనసేన నాయకులు ఇనకొల్లు శ్రీనివాసులు, లింగసముద్రం మండల జనసేన అధ్యక్షుడు అంగులూరి నరసింహా రావు, జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన



శ్రీనివాసులు, పట్టణ అధ్య క్షుడు బింకం నాగేంద్ర, ఉన్నం వెంక టేశ్వర్లు, మల్లి శెట్టి మనోహర్ మూల గిరి శ్రీను, మూలగిరి శ్రీనివాస్, అన్న ంగి చలపతి, అనిమిశెట్టి మాధవ రావు, భైరవరపు రాజశేఖర్ గుండె మడుగుల భాస్కర్, కుంచాల అంక మరావు, ఆత్మకూరు సుధాకర్, షేక్ రహంతుల్లా, పాటి మహేష్ తాటిపర్తి కోటి, దన్నాసి శివ, గొడపేరు రమేష్, గొడపేరు శివాజీ, కొనికి రాజేష్, మద్దెల సాయి, కంతా హజరత్తయ్య, అహరోను, నూతలపాటి శివరాం ,వక్కలగడ్డ మణికంఠ, అయ్యప్ప, షేక్ మహబూబ్ బాషా, కేసరాపు లక్ష్మణ్, ఆలూరి హిమసాగర్, సుమన్ తదితరులు ఉన్నారు.

# చైర్మన్ గోనుగుంట్లను కలసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన గోనుగుంట్ల కోటేశ్వరరావుని మంగళ వారం నరసరావుపేటలోదర్శి నియోజకవర్గ తెలుగు దేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఆనాడు ఎన్టీఆర్ ఈనాడు మన ముఖ్యమంత్రివర్యులు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి అండగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తూ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన కోటేశ్వరరావుకి నామి నేషన్ పదవుల నియామకంలో ఆయన సేవలను గుర్తి ంచి రాష్ట్ర గ్రంథాల సంస్థ చైర్మన్‌గా నియమిం చడం పట్ల వారు అభినందనలు తెలిపారు. కూటమి ప్రభు త్వంలో రాష్ట్ర అభివృద్ధికి, గ్రంథాలయాల పునర్ నిర్మా ణానికి కోటేశ్వరరావు అనుభవం ఎంతో ఉపయో గపడు తుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయ పడ్డారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు రాష్ట్రఅభివృద్ధికి, దర్శి అభి వృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## చైర్మన్‌ను కలసిన టిడిపి నాయకులు



దర్శి మేజర్ న్యూస్.ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును టిడిపి నాయ కులు కలిశారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా నియమించిన గోనుగుంట్ల కోటేశ్వరరావు నిపల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో కలిసి శాలువాతో సత్కరించి పూలమాల వేసి శుభాకాంక్షలు ను ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ ఉపా ధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం నాయకులు మారం శ్రీనివాసరెడ్డి తెలియచేసారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: తుఫాన్ హెచ్చరికల నేప థ్యంలో కందుకూరు నియో జకవర్గ ప్రజలు 12,13,14 తేదీల్లో అప్రమత్తంగా ఉండా లని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలందరు తుఫాన్ తీవ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసు కోవాల్సి ఉందని, తుఫాను సమయంలో తీవ్రమైన పెను గాలులు వీచే అవకాశం, పిడు గులు పడే ప్రమాదం ఉంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు, మరి ముఖ్యంగా మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండా లన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసి సచివాలయ ఉద్యోగులు, టిడిపి పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని కోరారు.

## వెలుగొండ ప్రాజెక్టుపై మళ్ళీ ఆశలు చిగురించాయి: డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్ న్యూస్. పశ్చిమ ప్రకాశం జిల్లాకు జీవనాడి అయిన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించింది. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సంద ర్భంగా రూ.445కోట్ల నిధు లు వెలిగొండకు కేటా యిస్తూ నిర్ణయం తీసు కుంది. ఈ సందర్భంగా సర్వత్రా హర్షాతిరేకలు వ్యక్తమవు తున్నాయి.. బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. ఏలూరి రాంచంద్రారెడ్డి కూడా ఈ విషయం స్పందించారు. ఎన్డీఏ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లెలో స్కూల్ అసిస్టెంట్(హిందీ) ఉపాధ్యా యులుగా పనిచేయుచున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు రాష్ట్రం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గార్ల చేతుల మీదు గా సోమవారం విజయవాడలోని ఏ1 కన్వెన్షన్ హాల్లో జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా ప్రధానం చేశారు. ఈ అవార్డులో భాగంగా సిల్క్, ప్రశంసా పత్రం, మెడల్, ప్రైజ్ అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యను పలువురు విద్యాశాఖ ఉన్నతాధికా రులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, బంధు-మిత్రులు, శ్రేయోభిలాషులు, యూనియన్ నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు. వీరి శిష్యపునం ఈయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తన తల్లిదండ్రులకు, సోదరులకు, గురువులకు అంకితం అన్నారు. తనకు రాష్ట్రస్థాయి అవార్డు రావ డం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవార్డు రావడానికి సలహాలు, సూచనలు, సహకారాన్ని ఇచ్చి ముందుకు నడిపిన మిత్రులకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి: ఎస్పీ

### పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేయాలి

### ఏఆర్ సిబ్బంది సమస్యల పరిష్కారానికై 'దర్బార్'





ఒంగోలు, మేజర్‌న్యూస్ : వృత్తిపరమైన, వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తూ పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మంగళవారం 'దర్బార్' కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ దర్బార్‌లో క్యాజువల్ లీవు, ట్రాన్స్ఫర్స్, టిఏలు, అలవెన్సులు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, జిపిఎఫ్‌లోన్, మెడికల్ బిల్లులు, సినియార్టీ లిస్టు, ప్రమోషన్ తదితర సమస్యల గురించి జిల్లా ఎస్పీకి సిబ్బంది విన్నవించు కున్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారు లతో జిల్లా ఎస్పీ మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎఆర్ పోలీసుల సాధక బాధలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, పోలీసు వ్యవస్థకు ఏఆర్ సిబ్బంది వెన్నెముక లాంటిదని, ఏదైనా లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తినప్పుడు ఎఆర్ సిబ్బంది చాలా కీలకమని కాబట్టి అందరూ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుళ్ళు చలపతిరావు, విజయ్ కృష్ణ, కానిస్టేబుల్ చిన్న మస్తాన్ సోమవారం వివిధ కారణాల వలన మరణించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటింపజేశారు. వారి కుటుం బాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి ఏఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని తూ ర్పు గంగవరం గుంటి గంగమ్మ దేవాలయ పరిసరాల్లో వున్న వృద్ధాశ్రయంలో వృద్ధులకు ,బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. మాగుంట రాఘవ రెడ్డి పేరుతో కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో తూర్పు గంగవరం ఉప సర్పంచ్ యత్తపు కాశి రెడ్డి,టీడీపీ నాయకులు గోపి రెడ్డి వెంకటే శ్వర్లు రెడ్డి (చందన), గుంటి గంగమ్మ గుడి ఛైర్మెన్ కొసన గురుబ్రహ్మం,తూర్పు గంగవరం మాజీ సర్పంచ్ గుజ్జులా సుబ్బారెడ్డి, షేఖ్ మదర్ వలి (రాయుడు), చాట్ల ఇమ్మాని యేలు ., నక్క శ్రీకాంత్, భీమీనేని కార్తీక్, షేఖ్ హుస్సేన్ బాష, ఆర్యవైశ్య నాయ కులు మోటమొర్రి ప్రసన్న టీడీపీ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాలి: ఎంపీడీవో



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామంలో ఉన్న రోడ్ల ఆక్రమనలను మరియు గ్రామంలో రహదారులకు వేసు కున్న సిసి రోడ్లను తొలగించి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి గృహ యజమానులకు చెప్పారు. జిల్లా కోర్ట్ ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం పల్లపట్ల గ్రామాన్ని సందర్శించి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటికి ఇంటికి మధ్యలో ఉన్న గ్రామ ప్రజలు నడిచే డొంకలో ఒకవైపు సిసి రోడ్డు వేసుకుని మిగతా స్థలాన్ని ఖాళీగా ఉండటంతో గ్రామ ప్రజలు నడి చేందుకు ఇబ్బందికరంగా ఉందని దీనితో కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రస్తుత ఉన్న సిసి రోడ్డును తొలగించి అధికారులకు తోడ్పడాలని ఆమె గృహ యజమానులకు సూచించారు. ఆమె వెంట ఈ ఓ పి ఆర్ డి, రవిశంకర్, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## బధిరుల పాఠశాలలో అన్నదానం



అద్దంకి, మేజరన్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో సీనియర్ రోటేరియన్ పట్టణ ప్రముఖులు బి వి కృష్ణారెడ్డి 55 వ పుట్టినరోజు సం దర్భంగా చైతన్య బధిరుల పాఠశాలలోని విద్యార్థుల కు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ దైవస్వరూపులైన విభిన్న ప్రతీభావంతులైన పేద విద్యార్థులమధ్య పుట్టినరోజు జరుపుకోవటం ఎంతో ప్రశాంసనీయమని, కృష్ణారెడ్డి వ్యాపారరంగంతో పాటు సేవరంగంలో కూడా ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్ర టరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, బి వి కృష్ణారెడ్డి, డాక్టర్ ఉబ్బా దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, ఏ జి పి యరమోతు రమేష్ బాబు, కొల్లి సురేంద్రబాబు, కూకట్ల సుబ్బారావు, లేవీప్రసాద్, సురేంద్ర, ప్రిన్సిపాల్ ఆరోగ్యం, కొల్లా భువనేశ్వరి, అంజాద్ భాషా, పాల్గొన్నారు.

## 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

వెలిగండ్ల, మేజరన్యూస్: మండలములోని వెలిగండ్ల గ్రం థాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రం థాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాల కు డు భాస్కర్ తెలిపారు కొత్తగా పుస్తకప్రదర్శన పాటల పో టీలు వ్యాసరచన పోటీలు జరగనున్నట్లు అన్నారు.

# గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం కోసం సిపిఐ,బికేఎంయు ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమంలో ఇంటి స్థలాలు లేని వారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లా డుతూ ఇప్పటికే పట్టణాల్లో సెంటు పట్టా ఉన్నవారు రెండు సెంట్లు కొరకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు పైబడి పట్టా ఉన్నవారు 3 సెంట్లు కొరకు దరఖాస్తు చేయాలని ఇళ్ల స్థలా లు లేని వారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవల సిందిగా కోరారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెం కట రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు ఏటగిరి శ్రీనివాసులు, సిపిఐ పట్టణ కార్యదర్శి మామి డి బత్తుల అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్లూరి అంకమ్మరావు, ముత్యాలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అవగా హన కలిగి ఉండాలని డాక్టర్ మనోజ్ అన్నారు. బొమ్మనం పాడు గ్రామం లో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 87 మందికి వైద్య సేవలు అందిం చగా ఐదుగురికి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. కొంతమందికి జ్వరం తగ్గిపోగా ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులతో డాక్టర్లను సంప్రదించి తగిన వైద్యం చేయించుకున్నారు. ఈ సంద ర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఫీవర్ సర్వే నిర్వహించారని ఈ నేపథ్యంలో వైద్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు తగు వైద్యం తో పాటు జాగ్రత్తలు సూచనలు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్ ను సందర్శించి త్రాగునీటి నాణ్యత ప్రమాణాలు పరీక్షించారు. పంచాయతీ కార్యదర్శులు, శానిటేషన్ సిబ్బందితో కలసి యాక్షన్ ప్లాన్ రూపొందించుకుని ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ సూపర్వైజర్లు మక్బూల్ జాని, సర్వేపల్లి సబిత, కుమార్, ఏఎన్ఎం పుష్పలీల, ఎంఎల్ హెచ్ పి షరీఫా, ఆషాలు లు అంజలి, నాగలక్ష్మి, అమేంద్ర, 104 సిబ్బంది మణికంఠ, ఉదయ్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 247వ గీతా కర్పూర యజ్ఞం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షురాలు బూర్లే అరుణ కుమారి, ఆశ్రమ మహి ళా కమిటీ ఆధ్వర్యంలో 247వ గీతా కర్పూర యజ్ఞం మం గళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గీతా కర్పూర యజ్ఞ పూజలో కుంచె నగేష్ కుమార్-లక్ష్మీస రోజ, తూను గుంట్ల ఈశ్వర్ -హారిక,పాలకుర్తి మనోహర్-మాధవి, యర్రంశెట్టి విజయసారధి-రమ్య దంపతులు పాల్గొ న్నారు. ఉదయం 9 గంటలకు విశ్రాంత ఉపాధ్యాయులు మాజేటి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన గావించారు.విశిష్ట అతిథిగా బాపట్ల తపోవనం వాసుదేవ స్వామీజీ, ముఖ్య అతిథిగా గుంటూరు కృష్ణా జిల్లాల దాస సాహిత్య ప్రాజెక్టు తిరుమల తిరుపతి దేవస్థానముల అధ్యక్షులు గడ్డిపాటి శ్రీని వాసరావు వాసులు పాల్గొన్నారు.అనంతరం వెయ్యి మంది భక్తులకు కార్తీక సమారాధన నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమానికి పలువురు భక్తులు,మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లపై ఆకస్మిక తనిఖీలు



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే విధంగా వంటలు తయారీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ హెచ్చరి ంచారు మంగళవారం పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్ ఉన్న సూపర్ మార్కెట్ లో సరుకులను పరిశీలించారు. నెహ్రూ బొమ్మ వద్ద నడుపుతున్న పాస్ట్ సెంటర్లను, వివిధ బిర్యాని హోటల్స్ లోని ఆహారాన్ని పరిశీలించారు. ఈ సం దర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యా నికి ఆటంక కలిగించే వారి ఆరోగ్యాలతో చలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. బిర్యానీ పాయింట్ సెం టర్లలో బిర్యానీలో రకరకాల రంగులు కలుపుతున్నారని, రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ అత్యంత ప్రమాదకరమైందని , అలాగే మరిగిన నూనె నల్లబడిపోయి అందులో మరలా మరలా ఆహార పదార్థాలు తయారు చేస్తే అవి తిన్న వారికి క్యాన్సర్ సోకే ప్రమాదం పొంచి ఉంటుందన్నారు. ఈ టెస్టింగ్ సాల్ట్ వల్ల నాలుక రుచి కోల్పోయి, టంగ్ క్యాన్సర్ వస్తుం దన్నారు. లైసెన్సు లేకుండా హోటల్స్ నడిపితే 5 లక్షల రూపాయలు జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని, వ్యాపారస్తులు ఇది గమనించి తమ వ్యాపా రాలను ప్రారంభించేముందు ప్రభుత్వము నుండి అనుమ తులు తీసుకోవాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవరాజు హెచ్చరించారు.

# 15,16 తేదీల్లో (జిపి డిపి)పై ఒకరోజు శిక్షణ



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండల పరిషత్ కార్యా లయంలో (జి పి డి పి ) పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై ఈనెల 15 16 తేదీలలో ఒకరోజు శిక్షణా కార్యక్ర మం ఉదయం 9:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు. 15వ తేదీ చంద్రపాడు పంచాయతీ, నేకునంబాదు పంచాయతీ, పల్లామల్లి పంచాయతీ, గాడిపర్తి వారి పాలెం పంచాయతీ, ఇలపావులూరు పంచాయతీ, పి నాయుడుపాలెం పంచా యతీ, బండ్లమూడి పంచాయతీ, తొర్రగుడిపాడు పంచాయ తీ, ఎర్రగుడిపాడు పంచాయతీ, మంచికలపాడు పంచా యతీ, నిప్పట్లపాడు పంచాయతీ 16వ తేది బుధవాడ పంచాయతీ, ఆర్ ఎల్ పురం పంచాయతీ, చినరావి పాడు పంచాయతీ, పులికొండ పంచాయితీ, భూసరపల్లి పంచా యితీ, పిడతలపూడి పంచాయతీ, రామచంద్రాపురం పంచాయతీ, జి యల్ పురం పంచా యతీ, గోనుగుంట పంచా యతీ, ఏలూరువారి పాలెం పం చాయితీ, మువ్వవారిపాలెం పంచా యతీ కె.వి పాలెం పంచాయితీ పంచా యి తీల లోని ఎంపీటీసీలు, సర్పం చులు, పం చాయితీ కార్యదర్శులు, పంచా యతీరాజ్ ఇంజ నీర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, సిడిపిఓ, ఏపిఎం, ఏపీవో, ఎంపీడీవో, ఈఓఆర్డి, డిజిటల్ అసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్, వెటర్నరీ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్వైజర్, అగ్రిక ల్చర్ ఆఫీసర్ తదితరులు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉంటుందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు

## శ్రీనారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ1,59,598లు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం 1,59,598 రూపాయలు వచ్చినట్లు దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి గిరి రాజు నరసింహబాబు తెలిపారు. వీటిలో పూజాటికెట్లు విక్రయం ద్వారా 87,710 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 37,890 శాశ్వత అన్నదాన పథకానికి 11,882 దేవ స్థానం మహాప్రాకారం నిర్మాణానికి 10,116 ఇతర విరాళాలు 12,000 రూపా యలు వచ్చినట్లు అన్నదాన పథకానికి మహాప్రాకారం నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేసినట్లు ఇఓ తెలిపారు.

## సముద్రతీరానికి వెళ్లే రహదారి పరిశీలన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా ఈనెల 15వ తేదీన మండలంలోని దిండి పరిషావారిపాలెం సముద్ర తీరానికి పుణ్య స్థానాలు కొరకై భక్తులు, ప్రజలు వెళ్లే రహదారి గుంత లు ఏర్పడి వాహనాలు వెళ్ళటానికి ఇబ్బ ందికరంగా మారడంతో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్ర సాద్ ఆదే శాల మేరకు మంగళవారం టిడిపి నా యకుడు అనగాని శివప్రసాద్ ఆ ప్రాం తాన్ని పరిశీలించి పరిషా వారి పాలెం పం చాయితీ కార్యాలయం నుండి సము ద్రతీరాని వరకు ఉన్న రహ దారికి మట్టి ని తొలగించ జెసిపి సహా యంతో రోడ్డు ను సదును చేస్తున్నారు. ఆయన వెంట స్థానిక టిడిపి నాయకు లు ఉన్నారు.

## రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొమ్మిడి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: పార్టీ కోసం కష్టపడే ఏ వ్యక్తికైనా పార్టీలో గుర్తింపు ఉం టుంది ఈ సందర్భం గా అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా స్థానం సంపా దించిన నిజాంపట్నం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ వివరాల్లోకి వెళ్ళితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో తీర ప్రాంతమైన నిజాంపట్నంలో నన్ను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియ మించడం చాలా సంతోషంగా ఉందని నిజాంపట్నం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామ కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంతటి పదవీ బాధ్యత ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని నిలబెట్టి మత్స్యకారులకు ప్రభుత్వం నుండి వచ్చిన సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీ తంగా అందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపు: ఆర్డీ రామకృష్ణ




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ సేవా దృక్పథంతో బాటు నాయకత్వ లక్షణాలు విరివిగా పెంపొందుతాయని ఎన్.ఎస్.ఎస్ రాష్ట్ర రీజినల్ కో ఆర్డినేటర్ ఎం.రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీలోని సమావేశపు హాలులో ఏ.కే.యూ పరిధిలోని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లకు నిర్వహించిన 'మైభారత్ పోర్టల్ అవేర్నెస్' శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి కొత్తగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో ప్రస్తుతం 58 ఎన్.ఎస్.ఎస్.యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, నూతనంగా ఎన్.ఎస్.ఎస్.యూనిట్లు మంజూరు కావాలంటే వాలంటీర్లను అధిక సంఖ్యలో గుర్తించి వారిని సమాజ సేవలో భాగస్వాములను చేసేందుకు ఆయా కళాశాలల ప్రోగ్రాం అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్ సేవలను రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ కొనియాడారు. ఏ.కే.యూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి సోమశేఖర, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డాక్టర్ అంచుల భారతీ దేవి, సోషల్‌వర్క్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పిల్లి వెంకటరావు, డాక్టర్ శ్రీనివాస్‌లతో పాటు వివిధ కళాశాలలకు చెందిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఆంధ్రకేసరి యూనివర్శిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.సాయిప్రశాంతి. ఆధ్వర్యంలో సిబ్బందికి క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా త్వరలో జరుగు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిని సందర్శించి స్క్రీనింగ్ చేపట్టాలని, ప్రజలకు క్యాన్సర్‌పై అవగాహనా కలిపించి ఎదయినా అనుమానిత కేసులు ఉంటే వెంటనే వైద్యాధికారి దృష్టికి తీసుకరావలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యమ్.యాగ్నిక్, సి.హేవో.పి.మంత్రు నాయక్, సూపర్ వైసర్‌లు, ఏ.యన్.యంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది

పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల మండలంలోని యడవల్లి, గంటవాని పల్లె గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి. డి. జవహర్ లాల్ నాయక్ మిరప, బత్తాయి పంటలను సందర్శించి రైతులకు సస్య రక్షణ చర్యల గురించి రైతులకు తెలియజేసారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవ జీవామృతం తయారు చేపించారు. ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం, ఈ పంట నమోదు గురించి రైతులకు తెలియజేసారు. టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, ఏ.ఈ.ఓ. వి.హెచ్.ఎ. సంధ్య బాయి, రైతులు పాల్గొన్నారు.

## అంతర కళాశాలల క్రీడా పోటీల్లో కదిరి కళాశాల విద్యార్థులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంతర కళాశాలల క్రీడలు, సాహిత్యం, సాంస్కృతిక సమ్మేళన పోటీల్లో మంగళవారం మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంగళవారం జరిగిన పలు క్రీడలలో కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరుస్తూ క్రీడా పోటీల్లో రాణిస్తున్నట్లు కళాశాల సిబ్బంది తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, కళాశాల పిఇటి బండారు రవీంద్రబాబు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి పువ్వాడి భూమి పూజ

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సిఎస్‌పురం రోడ్డులోని చెన్నకేశవ నగర్ రహదారిని సిమెంట్ రోడ్డుగా మార్చేందుకు సిసి రోడ్ నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతర్గతంగా ఉన్న రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు సయ్యద్ అమీర్ బాబు, బొల్లా నరసింహారావు, షేక్ గౌస్‌బాషా, అడుసు మల్లి ప్రభాకర్‌చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు,యిర్రి కోటిరెడ్డి, యలమందల రహీముల్లా, కొండిశెట్టి రమణయ్య,దేవరపు మాల్యాద్రి, పత్తు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేసుకోవాలి



దర్శి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారు పొందాలంటే ప్రతి ఒక్కరూ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని మార్కాపురం డివిజన్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ జి.వి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ప్రకాశం జిల్లా దర్శి పట్టణ పోస్టాఫీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను గతంలో పొందిన వారు కానీ, రాబోవు కాలంలో పొందేవారు కానీ సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు అకౌంటు ఓపెన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ అకౌంట్ ఓపెన్ చేసుకునెందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు హరులైనవారు ప్రతి ఒక్కరూ రూ.200లు నగదు, ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ తీసుకొని సంబంధిత పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్దకు వచ్చి అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా యువతీ యువకులు నిరుద్యోగ భృతి కొరకు సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని శ్రీనివాసులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విలేకరుల సమావేశంలో పొదిలి ఐపి ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కరేడు విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో కాంస్య పతకాలు



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలం లోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కాంస్య పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు మంగ ళవారం తెలిపారు. ఈనెల 9వ తేదీ నుండి 11 వరకు ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 బాల్‌బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దొడ్ల యోషితా రెడ్డి,కంబోతు లక్ష్మీ గాయత్రి ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జిల్లా జట్టులో మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఓగుబోయిన శ్రీనివాసులు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో కాంస్య పత కాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

# బడ్జెట్లో ముస్లిం మైనార్టీలకు రూ.4376కోట్లు కేటాయింపుపై హర్షం

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన రసూల్ మహమ్మద్



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం రూ.4376 నిధులు కేటాయించడంపై జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏక్ రసూల్ మహమ్మద్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం అసెంబ్లీలో ముస్లిం మైనార్టీలకు అధిక నిధులను కేటాయించటం పై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీలకు ఎన్డీఏ కూటమి అధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్టంలో ఉండే మైనార్టీలకు అండగా నిలబడినటువంటి ఘనత ఎన్డీఏ కూటమికే దక్కిదని రసూల్ అన్నారు.రాష్టంలోని ముస్లిం మైనార్టీలకు విద్య ఉద్యో గులతో పాటు స్వయం ఉపాధి కల్పన కోసం కిరాణం షాపులు,కుట్టు మిషన్లకు అనేక మైనటువంటి మైనార్టీ సంక్షేమానికి ఉపయోగించడానికి ఈ నిధులు కేటాయించిన ఎన్డీఏ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. అదేవిధంగా దుకాణ్ మాకాన్, కంప్యూటర్ శిక్షణలో ముస్లిం మైనారిటీలు శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు పొందెందుకు ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయి. కూటమి ప్రభుత్వం విద్య ఉద్యోగులతో పాటు ఉపాధి హామీ పథకాలకు నిధులు కేటాయించింది అన్నారు. రాష్ట్ర మైనారిటీ సలహాదారులుగా ఎం ఏ షరీఫ్ కు క్యాబినేట్ హెూదా కల్పించి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గాషేక్ అజీజ్ రాష్ట్ర వాక్ఫ్ బోర్డు చైర్మన్ అవకాశం కల్పించి అంతేకాక పట్టణ ప్రాంతాలలో ముస్లిం ఖాబ్రస్థాన్ మరియు ఈద్గా కోసం స్థలాలు కేటాయించమని ఆదేశాలు జారీ చేసినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందరేశ్వరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



పెద్దారవీడు మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రికను వై.వెంకటేశ్వరరెడ్డి గ్రంథాపాలకులు ఆధ్వర్యంలో నేడు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీరామ్‌శెట్టి, నవీన్‌కుమార్, వై.పాపయ్య, వి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు 14 నుంచి వ్యాస రచన పోటీలు

దర్శి మేజర్‌న్యూస్: స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడును గ్రంధ పాలకురాలు విజయ కుమారి తెలిపారు.ఈ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ రకముల పోటీలు వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, పాటలు, ఆటల పోటీలు నిర్వహించబడునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విరివిగా పాల్గొనాలని కోరారు. 20న వారోత్సవాల ముగింపు వేడుకలలో విజయం పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుంది అని గ్రంథపాలకురాలు వి విజయ కుమారి తెలియచేశారు.

## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు



దర్శి మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాసరెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి జన్మదిన వేడుకలును దర్శి మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వి.సి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తనయుడు రాఘవరెడ్డి జన్మదిన సందర్భంగా దర్శిలోని సాయి వృద్ధాశ్రమం నందు వృద్ధులకి భోజనం పండ్లు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ రెండో వార్డు కౌన్సిలర్ వి.సి.రెడ్డి, దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పుల్లలచెరువు చిన్న, ఉపాధ్యక్షుడు కల్లూరు సుబ్బు అధికారి ప్రతినిధి గుర్రం బాలకృష్ణ,అంబటి గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిహరక్షేత్రంలో శ్రీ పార్వతి అమ్మకు సారె

## విశేష అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మ
## అమ్మవారికి సారె సమర్పించిన శిద్దా లక్ష్మీ పద్మావతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగిన శ్రీ పార్వతి అమ్మవారికి సారె సమర్పణ వేడుకలు నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి నేతృత్వంలో జరిగిన సారె సమర్పణ పండుగలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మర్చిపోయిన మన హిందు పండగ సాంప్రదాయాలను నేటి తరాలకు గుర్తు చేస్తూ హిందు పండగ విశిష్టతను, సంప్రదాయాలను లక్ష్మీపద్మావతి చాటి చెప్పారు. కార్తీక మాసం మంగళవారం సందర్భంగా చీమకుర్తి, దర్శి మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో వేంచేసివున్న సర్వదేవతలకు విశేష పూజలు నిర్వహించారు. శిద్దా లక్ష్మీ పద్మావతి, సువాసినిలతో కలసి అమ్మవారికి పట్టు చీర, రవికె, గాజులు, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలు, విశేష రకాల, పండ్లు, డ్రై ఫ్రూట్స్,108 రకాల అమ్మవారి ప్రీతికరమైన పిండి వంటలతో మహా నైవేద్యం సమర్పించారు.





అనంతరం అమ్మవారి షోడశ హారతులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ అమ్మవారి కీర్తనలను, భజనలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సాక్షాత్తు కైలసం తలపించింది. ఈ వేడుకలలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయి బాబు దంపతులు, శిద్దా ప్రసాద్, శిద్దా సురేష్ దంపతులు, శిద్దా బాలాజి దంపతులు, శిద్దా జయశ్రీ, శిద్దా పుష్పలత, శిద్దా జయభారతి, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పల్లపోతు పద్మ, అరుణ, ఆర్యవైశ్య వాసవి మహిళా సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలు, ఉచిత బస్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి కుమారాచార్యులు, హరికృష్ణశర్మ తదితరులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటాలి

## కేంద్రీయ విద్యాలయంలో 17వ స్పోర్ట్స్ మీట్‌లో జేసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ఒక భాగం కావాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ అన్నారు. మంగళవారం ఒంగోలులోని కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 17వ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు కూడా ఒక భాగం కావాలన్నారు. జీవితంలో క్రీడలు-నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మవిశ్వాసం, జట్టుకృషి వంటి జీవన నైపుణ్యాలు నేర్పించడంలో ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా బోధన తో పాటు క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు గొప్ప భవిష్యత్తు ఉందని, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం






క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో ఇస్తున్న రిజర్వేషన్ ను రెండు నుంచి మూడు శాతానికి పెంచిందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ నైపుణ్యం ఉన్న క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. ముందుగా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ క్రీడా పతాకావిష్కరణ చేశారు. ఫ్లాగ్ మార్చ్ తిలకించి క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోటీలకు హాజరైన బాల బాలికల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. సురేష్‌కుమార్, యుబిఐ మేనేజర్ ప్రసాద్ సాహు, స్టైప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ప్రిన్సిపాల్ మనీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శివరాం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశరావు, కేంద్రీయ విద్యాలయం అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పిసి పిఎన్ డిటి) చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం - 1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్జీవోల ప్రతినిధుల సమన్వయంతో సంబంధిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు. ఈ చట్టం క్రింద అనుమతులు పొందిన స్కానింగ్ సెంటర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారా లేదా తరచూ తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అలాగే అనుమతి పొందిన స్కానింగ్ సెంటర్స్ తిరిగి నిబంధనల ప్రకారం రెన్యువల్ చేసుకొనుచున్నారా లేదా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్స్ అనుమతుల్లో భాగంగా ఈ సమావేశంలో 7 కొత్త దరఖాస్తులను, 2 రెన్యూవల్ దరఖాస్తులను ఆమోదించగా, 2 దరఖాస్తును తిరస్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. సురేష్ కుమార్, డా. నాగార్జున, సి.ఐ ప్రభాకర్, ఎన్ జివో పార్డ్స్ జిల్లా మేనేజర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా మాగుంట రాఘవరెడ్డి
# జన్మదిన వేడుకలు

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువ పారిశ్రామికవేత్త ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు నరసింహనాయుడు పాలెం గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు శృంగారపు నాగసుబ్బారెడ్డి కొత్తం రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద ప్రజలకు దుప్పట్లు నిత్యావసర సరుకులను దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనిషి సహృదయులు, స్నేహశీలి, దానగుణంలో తండ్రికి తగ్గ తనయుడు యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోడీ వెంకటేశ్వర్లు, యర్రగొర్ల బసవయ్య, తోహిద్, నిమ్మకాయల సుబ్బారెడ్డి, మంగిరెడ్డి కుందుర్తి లక్ష్మణ్, విప్పర్ల లక్ష్మిరావు, దుగ్గెంపూడి చెంచయ్య, పత్తి వెంకటేశ్వర్లు, ఎగ్గని యలారెడ్డి, కొమ్ముతోటి సుబ్బయ్య, పోతిపోగు చెన్నయ్య, బండ్ల వెంకటనారాయణ, బాబు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 14, 15 తేదీల్లో శ్రీగిరిలో
# కార్తీక మాస ప్రత్యేక పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శివ కేశవారాధనకు విశేషమైనదిగా పేరొందిన పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 14, 15 తేదీలలో ప్రముఖ వేద వైఖానస ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. 14వ తేదీ గురువారం సాయంత్రం 6.30లకు ఆచార్య వరణం, పుణ్యాహ వాచనము, మృత్సంగ్రహణము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, ఉక్త హోమంతో పాటు పలు కార్యక్రమాలు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరుగుతాయని పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీ శుక్రవారం ఉదయం 7.30లకు కుంభ పూజ, 8.30 లకు పూర్ణాహుతి, 9 గంటలకు శ్రీవారికి అష్టోత్తర శత సహస్ర కలశాభిషేకం, సాయంత్రం



భక్తులచే సహస్ర దీపోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తారు. కుర్తాళం పీఠాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించే కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగనున్న కార్తీక మాస ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు వివరాలకు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని ఆలయ నిర్వాహకులు సూచించారు.

## కే.బిట్రగుంట గ్రామ రెవెన్యూ సదస్సులో 82 అర్జీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భూ సమస్యలు పరిష్కార మార్గం కోసం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి నట్టు మండల తాసిల్దార్ బి.జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఆ గ్రామ ఇన్చార్జ్ విఆర్‌ఓ బొబ్బిలి శీను ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ రెవెన్యూ సదస్సులో 82 అర్జీలు వచ్చినాయి అని ఆయన తెలిపారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కారం చేపడతామని ఆయన తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల సర్వేర్ వై.బాబురావు, జరుగుమల్లి విఆర్‌ఓ చైతన్య పాల్గొన్నారు.

## ముసురు పట్టి కురుస్తున్న వర్షం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో వర్షం ముసురు పట్టి కురుస్తుంది. మంగళవారం తెల్లవారు జామున ప్రారంభమైన వర్షం రాత్రి 7 గంటల వరకు కొనసాగుతూనే ఉంది. మరో రెండు రోజులపాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ వర్షం వల్ల వివిధ పంటలకు ప్రయోజనం చేకూరుతుంది. వర్షం మరో రెండు రోజులు పాటు ఇలాగే కొనసాగితే మండలంలోని చెరువులు పూర్తిగా నిండే అవకాశం ఉంది. ఇటీవల కురి సిన వర్షాలకు చెరువులు కొంత భాగమే నిండాయి. ఉలవపాడులో సాయంత్రం 6గంటల సమయానికి 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## 14న మండల స్థాయి శిక్షణా తరగతులు

అద్దంకి, మేజర్‌న్యూస్: 2025-26 ఆర్థిక సం.ఎ నకు సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మరియు మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుటకు గాను మండల స్థాయి శిక్షణా తరగతులను ఈనెల 14వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వచ్చింది సింగయ్య తెలిపారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ప్రారంభమయ్యే ఒక్కరోజు మండల స్థాయి శిక్షణ తరగతుల కార్యక్రమానికి యం.పి.పి., జడ్.పి.టి.సి, యం.పి.టి.సి.లు, సర్పంచులు, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ విద్యుత్ ఏ ఈ లతోపాటు వెటర్నరీ డాక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్, మండల వ్యవసాయ అధికారి ఎంఈఓ ఏపిఎం ఏపీవో పీహెచ్సీ వైద్యాధికారి గ్రామ సంఘాల అధ్యక్షులు డిజిటల్ అసిస్టెంట్లు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొంటారని తెలిపారు. ఎంపీడీవో మరియు పిఆర్ అండ్ ఆర్ డి ఆధ్వర్యంలో 14వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిక్షణా తరగతులు జరుగుతాయన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మండలంలోని అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అయ్యలూరివారిపల్లె పంచాయతీ పరిధిలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న వీధిలైట్లు మరమ్మతులు చేపట్టి కొత్తగా లైట్లు వేయించారు. ఈ సందర్భంగా ముత్యాల నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులకు స్వంతనిధులు వెచ్చించి ప్రజలకు పంచాయతీ అభివృద్ధికి అవసరమైన పనులను చేయిస్తున్నట్లు అదేవిధంగా అయ్యలూరివారిపల్లె పంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సమాజసేవ ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్, గూడపురెడ్డి రమణారెడ్డి, స్థానికులు, వర్కర్లు ఉన్నారు.

# రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం కుట్ర: కలవకూరి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: పెదచెర్లోపల్లి మండలం మారెళ్ళ గ్రామంలోని మాల పల్లెలో మాలల చైతన్య సమావేశం నిర్వహించారు తొలుత అంబేద్కర్ చిత్రపటానికి మహిళల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం మాలల ఐక్యవేదిక కార్యదర్శి కలవకూరి శాంతరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ క్రీమీలేయర్ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చి రిజర్వేషన్లను నిర్వీర్యం చేయటానికి కుట్రలు చేస్తుందని ఈ కుట్రను ప్రతి మాల సోదరులు గమనించి తిప్పి కొట్టాలని అన్నారు ఎస్సీ వర్గీకరణ వలన మాల మాదిగలకు ఇద్దరికీ నష్టం జరుగుతుందని వాటి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు మనదేశంలో మాలలు ఇతర కులాల సమస్యల కోసం ఉద్యమాలు చేసి త్యాగాలు చేసిన ఘనత మాలలదేనని నేడు మాలలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని డిసెంబర్ 15వ తేదీన లిహలో మాల చలో అమరావతిలి కార్యక్రమానికి ప్రతి పల్లె నుండి ఇంటికి ఒక బిడ్డను పంపించి లక్షలాదిమందితో సభను విజయవంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య కనిగిరి ఐక్యవేదిక అధ్యక్షులు స్వర్ణ యానాది కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు బడుగు జనార్దన్ బడుగు లక్ష్మమ్మ గుర్రం జయలక్ష్మి సత్తెనపల్లి కోటేశ్వరరావు కనపర్తి శ్రీనివాసరావు ఉన్నాం రాఘవ సత్తెనపల్లి మల్లికార్జున శ్రీధర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం




రేపల్లే, మేజర్‌న్యూస్: పోరాటాలతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించవచ్చని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎ ఐ టి యు సి కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిరంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను, చట్టాలను అమలు చేయాల్సిన పాలక ప్రభుత్వాలు వాటిని రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారి ఆందోళన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. సిపిఐ రేపల్లె ఏరియా సమితి కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నివేశన స్థలాల కోసం ఈ నెల 18న సచివాలయాల వద్ద నిర్వహించ తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలలో పేదలు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చొక్కాకుల శివశంకర్, నాగరాజు, వేణు, రామకృష్ణ, అనురాధ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సుడి దోమ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: వరిలో సుడి దోమ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమం లో వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరి లో ప్రస్తుతం సుడి దోమ అక్కడక్కడ కనిపిస్తున్నదని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూడా దీనికి అనుకూలంగా ఉందన్నారు. దుబ్బు కు ఈనిక దశలో 20 నుండి 25 దోమలు గమనించినప్పుడు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేపనూనె 1500 పీ.పీ.ఎం లీటరు నీటికి 5 ఎంఎల్ కలిపి పిచికారీ చేసుకోవాలి లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.5ఎంఎల్ లీటరు నీటికి, లేదా ఎథిప్రోల్ 0.25 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. రబీ సాగు పంటలకు సంబంధించి ఈ పంట నమోదు 17 వ తేదీ నుండి మొదలవుతుందని సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రబీలో వరి, మొక్కజొన్న, శనగ, మినుము పంటలకు భీమా చేయించుకోవాలని సూచించారు.

# గానుగపెంట గ్రామాల్లో పొలం పిలుస్తుంది



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతలపాడు మరియు గానుగపెంట గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి టి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ సీజన్ నందు సాగు చేసిన పంటలను 17.11.2024 నుండి అన్ని రైతు సేవా కేంద్రంల నందు, పంట నమోదు చేయటం జరుగు తుందని, సాగు చేసిన రైతులందరు తప్పనిసరిగా సంబంధిత రైతు సేవ కేంద్రం నందు, పంట నమోదు చేయిం చుకొనవలసిందిగా కోరడమైనదని, అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనను రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. అలానే "పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుటపై అవగాహన కార్యక్రమం"లో రైతులు ప్రత్యామ్నాయ పంటలైన అయిన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, భూసారం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని రైతులకు సూచనలు ఇచ్చారు. అనంతరం క్షేత్ర సందర్శనలో మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాసీమ్ వలి, వీఆర్వో గానుగపెంట, గ్రామ సహాయక సిబ్బంది మునికాశయ్య, బాబు, మనోజ్, శ్వేత మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పెసర్లంకలో ఉచిత కంటి వైద్య శిబిరం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా కంటి వైద్య శిబిరమును నిర్వహించబడుతుందని యన్నం పార్వతీశ్వరావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యన్నం సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శిబిరంలో వయసుతో నిమిత్తం లేకుండా పరీక్షలు చేయబడునని శుక్లాలు ముదిరిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయబడునని,65 సంవత్సరములు పైబడిన వారికి అవసరమైన కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వబ డునని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పర్యవేక్షణ కరువు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి సెక్టార్ పరిధిలో కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న అంగన్వాడి 1లో పిల్లలు లేరు ఆయా లేదు కార్యకర్త మాత్రం యూనిఫారం ధరించలేదు. మధ్యాహ్నం భోజనం వండలేదు అదేవిధంగా ఎస్టీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో పిల్లలు లేరు టీచర్లు లేరు. ఆయా మాత్రం కమ్మగా బల్లపై నిద్రపోయే పరిస్థితి చోటు చేసుకుంది. ఇది ఇలా ఉంటే సెక్టార్ సూపర్వైజర్ పర్యవేక్షణకు కరువైందని చెప్పుకోవచ్చు.

## రామన్నపేట, పందిళ్లపల్లిలో 'పొలం పిలుస్తుంది'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట, పందిళ్లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సాయిల్ హెల్త్ కార్డ్ రైతులకు పంచడం జరిగినది. పాడి పంటలు మాస పత్రికను రైతులకు ఇవ్వడం జరిగినది వరి పొలంలో ఆకు ముడతను గమనించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయంలో దీని నివారణకు దశపర్ణ కషాయము వాడుకోవాలి తెలిపారు.

## రైతులు పంటలకు భీమా చేయించుకోవాలి

- ఏఓ సంపత్ కుమార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా నమోదు చేయించుకోవాలని పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం భీమా చెల్లిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె, గణేశునిపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వరి, పెసర, మినుము, కంది పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి తెగుళ్ల నివారణకు పంటల అధికదిగుబడికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు వేసిన ప్రతిపంటకు తప్పనిసరిగా భీమా చేసయించుకోవాలని భీమాతో పంటలకు నష్టపరిహారం చెల్లించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సంపత్ కుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది యం.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు శనగలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రబీ సీజన్లో ప్రధానమంత్రి పసరా బీమా యోజన పథకం కింద పంటల వారీగా ఎకరానికి శనగ, వరి, మొక్కజొన్న, మినుము, ఎండు మిరప వంటి పంటల బీమా ప్రీమియం నగదును బ్యాంకులో చెల్లించుకోవాలని డిసెంబర్ 15 దిగబరులు తగ్గినప్పుడు పంటల బీమా పొందవచ్చు అని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామచంద్రాపురం నర్సింగ్ గోల్ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శనగలు ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తుందన్నారు. శనగలు వచ్చే ఎండు తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పొగాకు వేసి ముందు దుక్కిలో ఎగరానికి 200 కేజీల వేప చెక్క వేయడం వలన మల్లెని నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి శ్రీలేఖ, వ్యవసాయ సహాయకులు అశోక్ పాల్గొన్నారు.

## ట్రావెల్ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కనిగిరి, మేజర్‌న్యూస్: ట్రావెల్స్ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నారపరెడ్డిపల్లి వద్ద జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. మంగళవారం తెల్లవారు జామున సుమారు 00.50 గంటల సమయంలో 565 జాతీయ రహదారి మీదుగా కనిగిరి మండలం నారపురెడ్డి పల్లి గ్రామం సమీపంలో శ్రీ వీరబ్రహ్మం దేవాలయం దగ్గర గుర్తుతెలియని పాదచారి సుమారు 40 నుండి 45 సంవత్సరాల, వయసు గల వ్యక్తి రోడ్డు దాటుతుండగా జగన్ బస్సు ట్రావెల్ ఏపి 39యు 5504 నంబరు గల బస్సు డ్రైవర్ పి ప్రతాప్ అతివేగంతో ఢీకొట్టడంతో తలకు రక్తపు గాయమైంది. కనిగిరిలోని సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ మృతి చెందినట్లు ప్రకటించారు. రహదారి ప్రమాదంలో మరణించిన గుర్తుతెలియని పాదచారుడు ఎవరి కైనా తెలిస్తే ఎస్సై 9121102210, సీఐ 9121102209 నంబర్లకు తెలియజేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీరామ్ తెలియజేశారు.

## ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను సిబ్బంది అవినీతి అక్రమాలకు తావులేకుండా బాధ్యతగా చేయాలని కనిగిరి ఎపిడి రాజారావు అన్నారు. మంగళవారం స్థానిక ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎపిడి మండ లంలో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకుని అనంతరం మాట్లా డుతూ అన్ని గ్రామ పంచాయతీలలో పనులు చేపట్టాలని ముఖ్యంగా గ్రామాల్లో ఇంకుడు గుంతలు ఫారంపాండ్స్, ఉద్యానవన పంటలు ఇతర పనులను ప్రజలకు వివరించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధి సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యా దులు వస్తే కఠినచర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఎపిడి రాజారావు, ఎపిఒ వాక్యవతి, ఈసీ రతన్ బాబు, టెక్నికల్, క్షేత్రసహా యకులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో రేషన్ బియ్యం బ్రేక్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లి గ్రామం నవంబర్ నెలకు సంబంధించి రేషన్ బియ్యం కామేపల్లి గ్రామంలో ఈనెల 12వ తేదీ అయినప్పటికీ రేషన్ బియ్యం పంపిణీ విషయంలో బ్రేక్ పడింది. దీనికి నిదర్శనం ఎండీయూ ఆపరేటర్ వల్ల అని వినియోగదారులు అంటున్నారు. అయితే ఈ గ్రామంలో రేషన్ షాపు ఉన్నప్పటికీ వాహనం ద్వారా ఎండీయూ ఆపరేటర్ గ్రామంలో రోజుకి సరాసరిగా 100 కార్డులు పంపిణీ చేసేది అయితే నవంబర్ నెలలో ఇంతవరకు మొదలు పెట్టలేదు అయితే రేషన్ కోసం కామేపల్లి గ్రామంలో ఉన్న వినియోగదారులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇంకా పంపిణీ చేయలేదే అంటూ కామేపల్లి గ్రామంలో ఉన్న వినియోగదారులు గ్రామంలో ఉన్న రేషన్ షాపు వద్దకు వెళ్లి రేషన్ డీలర్‌ని ప్రశ్నిస్తే నా దగ్గర బియ్యం ఉన్నాయి కానీ ఎండియు ఆపరేటర్ కి ఆ బియ్యం నేను అందించాలి. ఆయన రాలేదు ఫోన్ చేస్తే సమాధానం లేదు మీరైనా చెయ్యండి అంటూ రేషన్ డీలర్లు చెప్పగా అప్పటికి వినియోగాలు ఎండియు ఆపరేటర్కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుందని సమాధానం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# భద్రతా నియమాలపై అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు నవంబర్ 12న మంగళవారం జిల్లా పోలీసు అధికారులు వారి పరిధిలోని పాఠశాల, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, బాల్యవివాహాలు, మహిళా భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రోడ్డు భద్రతా నియమాలు వంటి పలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరు, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసిన విధానం గురించి, చట్టాల గురించి అవగాహన కల్పించి యువతను సురక్షితంగా జాగ్రత్తగా ఉండేలా ప్రోత్సహించి వారిలో చైతన్యం తీసుకు వచ్చే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని సునాయాసంగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడి వారి యొక్క విలువైన నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని, ఓటిపి లను



సోషల్ మీడియా వేదికలలో, అపరిచితులతో పంచుకోకూడదని, అపరిచిత ఆన్లైన్ లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి సమాచారం అందించాలన్నారు. బాల్యవివాహాలు ఎవరైనా పూనుకుంటే 1098 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ సహాయం పొందేందుకు 112 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. పోలీస్ శాఖ మీకు భద్రత కల్పిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# పొగాకు నారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: పొగాకు నారులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వెల్లంపల్లి వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి రామకృష్ణ తెలిపారు. మంగళవారం వెల్లంపల్లి వేలం కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి వేలంకేంద్రం కార్యనిర్వహణ అధికారి కోవి.రామకృష్ణ మాట్లాడుతూ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. రైతులు గత సంవత్సరం లభించిన ధరలు చూసి పొగాకు అధిక పంట వేయకుండా నియంత్రించాలని తెలిపారు. అధిక పంట పండిస్తే రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. చైనా జింబాబ్వే దేశాల్లో కూడా పొగాకు పంట పండిస్తున్నారని తెలిపారు. రైతులు జొన్న, మొక్కజొన్న అంతర్ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. ఏఎస్‌ఎస్ కంపెనీ లీఫ్ మేనేజర్ ఆర్ల రామాంజనేయులు మాట్లాడుతూ



పొగాకు పంటను రైతులు నియంత్రించుకోవాలని పొగాకు ఉత్పత్తి పెరిగితే తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. పొగాకు నాణ్యతను బట్టి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి శేషగిరిరావు, రావి ఉమామహేశ్వరరావు, బోయపాటి వెంకయ్య చౌదరి, రైతు ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు జేఎన్టీ యూకే కాకినాడ ఆధ్వర్యంలో పురుష, మహిళల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ జేఎన్టీ యూకే కాకినాడ పురుషులు, మహిళల విభాగంలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్‌తో పాటు యూనివర్సిటీ టీం సెలక్షన్ పోటీలను తమ కళాశాలలో నిర్వహించడం గర్వకా రణం అన్నారు. ఈ పోటీ ల్లో పాల్గొనేందుకు జేఎన్టీయూకే పరి ధిలోని శ్రీకాకుళం జిల్లా నుండి ప్రకాశం జిల్లా వరకు ఉన్న కళాశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. అనంతరం కళా శాల వ్యాయామ ఉపాధ్యాయులు, జేఎన్టీయూకె స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటర్ కాలేజ్ గవర్నమెంట్లో పాల్గొనే విద్యార్థులకు వసతి ఏర్పాట్లతో పాటు భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ పోటీలను పర్యవేక్షించేందుకు జేఎన్టీయూకె నుండి పరిశీ లకులు విచ్చేస్తారన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి కళాశాల నుండి ఎలిజిబిలిటీ ఫామ్స్‌తో హాజరు కావాలన్నారు.

# హలో మాల - ఛలో అమరావతి జయప్రదం చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పి.సి.పల్లి మండలం మారెళ్ళ గ్రామంలోని మాల పల్లెలో మాలల చైతన్య సమావేశం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి మహిళలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం మాలల ఐక్యవేదిక కార్యదర్శి కలవకూరి శాంతరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ క్రీమీలేయర్ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చి రిజర్వేషన్లు నిర్వీర్యం చేయటానికి కుట్రలు చేస్తుందని ఈ కుట్రను ప్రతి మాల సోదరులు గమనించి తిప్పి కొట్టాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ వలన మాల మాది గలకు ఇద్దరికీ నష్టం జరుగుతుందని వాటి గురించి తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనదేశంలో ఇతర కులాల సమస్యల కోసం ఉద్యమాలు చేసి త్యాగాలు చేసిన ఘనత మాలలదేనని నేడు మాలలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. డిసెంబర్ 15వ తేదీన హలో మాల చలో అమరావతి కార్యక్రమానికి ప్రతి పల్లె నుండి ఇంటికి ఒక బిడ్డను పంపించి లక్షలా దిమందితో సభను విజయ



వంతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలకు మాలల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, కనిగిరి ఐక్య వేదిక అధ్యక్షులు స్వర్ణ యానాది, కనిగిరి నియోజక వర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల, సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు, బడుగు జనార్దన్, బడుగు లక్ష్మమ్మ, గుర్రం జయలక్ష్మి, సత్తెనపల్లి కోటేశ్వరరావు, కనపర్తి శ్రీనివాసరావు, ఉన్నాం రాఘవ, సత్తెనపల్లి మల్లికార్జున, శ్రీధర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటీ అదుపు తప్పి మహిళకు గాయాలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: స్కూటీ అదుపుతప్పి మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం బూరేపల్లి కాలనీ సమీపంలో జరిగింది. స్థానికులు సమాచారం మేరకు వివరాల్లోనికి వెళ్తే నాగులుప్పలపాడు నుండి మేదరమెట్ల వెళ్లేందుకు తమ స్కూటీపై బయలుదేరింది. కొత్తకోట వాగు దాటి బూరేపల్లి కాలనీ మధ్యకు రావడంతో ఒక్కసారిగా గేద అడ్డం రావడంతో మహిళ స్కూటీ అదుపుతప్పి క్రింద పడిపోయింది. ఈ సంఘటనలో అద్దంకి పట్టణానికి చెందిన పారెళ్ళ రమాదేవికి గాయాలయ్యాయి. స్థానికులు ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం నిమిత్తం అద్దంకి తీసుకెళ్లారు.

## పేద ప్రజలకు టీడీపీ అండ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మహమ్మదాపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో ప్రతి గ్రామంలో నూరు శాతం సభ్యత్వం నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపురెడ్డి నాగిరెడ్డి, సంఘ బాలరాజు, గంగ్ర వెంకటేశ్వర్లు, కేతిరెడ్డి నాగేందర్ రెడ్డి, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బూసి బాలకోటిరెడ్డి, ప్రభుదాసు, చింతలపూడి పిచ్చయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, మహిళలు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి, సిఐ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: వార్షిక తనిఖీలో భాగంగా బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు ఛందోలు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి కేసు ల పురుగోతి అడిగి తెలుసుకొని క్లిష్ట తరమైన కేసులలో వాటి పరిష్కార మార్గాలను సిబ్బంది కి సూచించారు. స్టేషను రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేసినారు. డీఎస్పీ తో పాటు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ కూడా పాల్గొన్నారు. చందోలు పోలీస్ ల పని తీరు పట్ల సంతృప్తి ని వ్యక్తం చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: మండలంలోని హరివిల్లు రెస్టారెంట్ సమీపంలో గుర్తు తెలి యని వ్యక్తి మృతి చెం దారు. ఈయన వయసు సుమా రుగా 60 సంవత్సరములు ఉండవ చ్చని దోర్నాల ఎస్ఐ మహేష్ తెలిపారు. మృతుడు ధరించిన చొక్కాపై జిఎస్‌వి టైలర్ అని పేరు కలదు. ఇతని ఆచూకీ తెలిసినవారు దోర్నాల ఎస్సైని సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు ఈ నెంబరను 9121102194 సంప్రదించాలన్నారు.

## ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించాలి: ఎంపీడీఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో సచివాల య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపిడిఓ యం.రం గసుబ్బారాయుడు అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఇంటింటి సర్వేనందు ప్రభుత్వం సూచించిన ప్రకారం ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబ సభ్యుల సమగ్ర సమాచారం తీసుకుని నమోదు చేయాలని అదేవిధంగా సర్వేలో ఎటు వంటి లోటుపాట్లు అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.